**"శ్రీనూ... శీనూ" అంటూ పిలుస్తూ గదిలోకి వచ్చారు నారాయణరావుగారు. తండ్రి పిలుపు వింటూనే వ్రాస్తున్న కాగితాలమీద పుస్తకం అడ్డం పెట్టి, లేచి వాటికి అడ్డుగా నిల్చున్నాడు తండ్రికి కనబడకుండా. కాని ఆ ప్రయత్నం ఫలించలేదు. అప్పటికే గదిలోకివచ్చి చూశారు.**

"ఏం చేస్తున్నావు?" అని అడిగారు నారాయణరావుగారు.

"చదువు కుంటున్నాను నాన్న." అంటూ చేతిలో పుస్తకము చూపించాడు.

"కాదు ఏదో రాస్తున్నావుగా?"

"..............."

"ఏదీ చూడనీ. ఏంరాస్తున్నావో?"

"..............."

"నిన్నే ఏం రాస్తున్నావు?" ఈసారి కోపంగా అడిగారు.

భయపడుతూ తను రాసేది మెల్లిగా ఇచ్చాడు తండ్రికి.

అదిచూడగానే ఆయన ముఖం కోపంతో ఎర్రబడింది. కోపంగానే ఆయన. "వెధవ. ఎన్నిసార్లు చెప్పాను. మన ఇంటా వంటా లేని అలవాటిది. కథలు వ్రాయటం నాకు ఇష్టం లేదంటే వినవేం? తండ్రి అంటే గౌరవం లేకుండా పోయింది. ఇంత వరకూ ఇంటర్ పాసవలేదు. ఇక నెల రోజులు కూడా లేవు పరీక్షలు. అసలేమిటి నీ ఉద్దేశ్యం-చదూకోవాలని వుందా లేదా?"

"నేనిప్పుడు కానిపని ఏం చేసాను." భయపడుతూ అడిగాడు.

"ఏడిశావ్! నీకు కథలేంటి. ముందు చదివి చావు. తర్వాత కథలు వ్రాద్దూగాని పెద్దవాళ్ళని చూసి బుద్ధితెచ్చుకో. ఈసారి నా కళ్ళ ఎదురుగా ఇవి కనబడ్డాయంటే ఊరుకోను 'జాగ్రత్త. నాకిష్టం లేని పని నువ్వు చెయ్యటానికి వీలులేదు అంతే" అంటూ చేతిలోవున్న కాగితాలని చింపి అవతల పారేసి వెళ్ళిపోయారు.


చిరిగిపోయిన కాగితాలవంక ఉక్రోషంగా చూస్తూ నిలబడ్డాడు శ్రీను.

* * *

శ్రీను అసలుపేరు శ్రీనివాసరావు. శ్రీనుకి ఇద్దరు అన్నయ్యలు. పెద్దవాడు రాజారావు. బి. ఎస్ సి ఫస్టక్లాస్‌లో పాసయి ఎమ్. ఎస్ సి. చేస్తున్నాడు.

చిన్నవాడు శివరావు. బి.కామ్. పాసయి ఎమ్. కామ్. చేస్తున్నాడు. మూడవ వాడు శ్రీనివాసు. చిన్నప్పట్నించి అతనికి కథలు వ్రాయడం ఇష్టం. ఎప్పుడు చూసినా ఏదో ఆలోచిస్తూ వుంటాడు. కాని ఇంట్లో తండ్రి అన్నయ్యలు పడనివ్వలేదు. ఎప్పుడు వ్రాసినా అది ఇంట్లో వాళ్ళ కంట పడటం. తల వాచేటట్లుచీవాట్లు పెట్టడం జరుగు తుంది. "వీడు కథలు కాకర కాయంటాడు అదంటాడు తప్పితే ఆ ఇంట్రెస్ట్ చదువులో చూపించడేం. అసలు వీడు సెకెండ్‌క్లాస్ అయినా పాసవుతాడు అని నమ్మకం లేదు" అని. కాని ఎలాగోలా స్కూల్ ఫైనల్ అయిందనిపించాడు శ్రీను.

మంచి హోదాలో ఉన్న తండ్రి, వృద్ధిలోకి వస్తున్న అన్నయ్యలు. ఇవన్నీ చూసి కథలు వ్రాయడం బలవంతంగా ఆపుచేసి దృష్టి చదువు మీద కేంద్రీకరిద్దామను కుంటాడు. కాని అతనివల్ల కావడం లేదు. అప్పుడప్పుడు ఇంట్లో తెలియకుండా వ్రాసేవాడు. అది వేరే విషయం. కాని ఇప్పుడు ఇంటర్ ఫెయిలయ్యాడు. అది కూడ కథల వల్ల ఫెయిల్ అయ్యాడని అన్నయ్యలు. తండ్రి ఎప్పుడూ తిడుతూ వుంటారు. తల్లి మటుకు ఎప్పుడూ ఏమీ అనదు. ఎందుకంటే ఆవిడకి చిన్న కొడుకు అంటే గారాబం.



* * *

ప్రొద్దున్న ఏడు గంటలకు లేచాడు శ్రీను.

లేచి ముఖం కడుక్కొని వంటగదిలోకి వెళ్ళి తల్లి అందించిన కాఫీ తీసుకుని తన గదికి వెళ్తుంటే పెద్దన్న రాజారావు పిలిచాడు. మళ్ళీ ప్రొద్దున్నే తిట్లు అనుకుని మెల్లిగా అన్న ఎదురుగా ఉన్న సోఫాలో ఆశీనుడయ్యాడు.

"ఏరా! రాత్రి కూడా ఏదో రాస్తున్నావట. ఏం చదవాలని లేదా?"

"లేదని ఎవరన్నారు?"

"మరి చదువుకోవట్లేదేం. ఇంకో నెలలో పరీక్షలు. నాన్నగారు నీ గురించి ఎంత బాధ పడుతున్నారో తెలుసా." కోపంగా అన్నాడు రాజారావు.

అతనికి కోపం వచ్చింది. "ఏం కథలు రాస్తే తప్పేముంది" అని అడిగాడు.

"తప్పేమీలేదు. ఎటొచ్చీ నీ చదువే పాడవుతోంది. అయినా నీ మొహానికి కథ కూడానూ. ముందు ఇంటర్ పాసవ్వు. తర్వాత నీ ఇష్టం వచ్చినట్లుగా రాసుకో" అన్నాడు రాజారావు.

అతనికి బాధ కలిగింది.

ఇప్పుడేకాదు ఎప్పుడూ ఇంతే. ఇంట్లో ఎవ్వరూ ప్రోత్సాహం ఇవ్వరు. పైగా 'నీ మొహానికి కథలేంటి' అని అంటారు. అందుకే అతనికి చిన్నన్నయ్య శివరావు అంటే గౌరవం వుంది. అతను ఇవేమీ పట్టించుకోడు. ఎప్పుడయినా గుర్తుకువస్తే మటుకు "ఒరేయ్! శ్రీను చదువుకోవా" అంటాడు మళ్ళీ మామూలే.

ఖాళీ గ్లాసు లోపల పెడదామని వెళ్తే అక్కడ తల్లి వుంది. మెల్లగా తల్లి దగ్గర చేరి "నాన్నగారు ఏరమ్మా" అనడిగాడు.

"లోపల పూజ గదిలో వున్నారు కాని. ఒరేయ్ శ్రీను ఒక్క నెలన్నా సరిగ్గా చదవ కూడదురా. ఒక్కసబ్జెక్టేగా మిగిలింది." అంది తల్లి. "సరేనమ్మా చదువుతాను. అయినా కథలంటే నాన్నగారికి అంత కోపం ఎందుకని" అని అడిగాడు.

# పెద్దలూ జాగ్రత్త




కొమ్మూరి రవికిరణ్

"ఏమో ఆయన చాదస్తం ఆయనది. నువ్వు ఎక్కడ చెడిపోతావో అని ఆయన భయం."

"చూస్తూ ఉండండి. ఈ శ్రీనుగాడు ఎప్పుడో ప్రసిద్ధ రచయిత ఉదయశ్రీ అంతటి వాడు అవుతాడు". అంటూ మీసం మీద చెయ్యి వేశాడు శ్రీను.

ఆ మాటలు పూజ గదిలోంచి వస్తున్న తండ్రి చెవిలో పడ్డాయి. ఆయన వంటింట్లోకి వచ్చి, "ఎవర్రా ఆ ఉదయశ్రీ. మూడు సంవత్సరాల నుంచీ ఉత్తరాలు రాకపోకలేగాని. ఇంతవరకూ ఉదయశ్రీ మొహం చూడలేదు. అసలు ఉదయశ్రీ ఆడో? మగో? తెలియదుగాని కథలు వ్రాస్తాడా, కథలు. చూడు ఇప్పుడే చెప్తున్నాను ఇంకోసారి నా ఎదురుగుండా ఆ కాగితాలు కనబడ్డాయంటే ఊరుకోను" అని వెళ్ళిపోయాడు. ఈసారి అతను

# సమాచారమ్

## స.ర.సం. వార్షికోత్సవం

అమలాపురంలో స్థానికసమతా రచయితల సంఘ పన్నెండవ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఈ సభకు సంస్థ అధ్యక్షులు శ్రీ కొల్లూరి అధ్యక్షత వహించారు. ఈ సభలో సంస్థ కార్యదర్శి శ్రీ జి. కనకరాజు రచించిన నాటకం "నేరమా, న్యాయమా?" పుస్తకాన్ని శ్రీ నంబూరి విశ్వనాథం ఆవిష్కరించారు. ఎస్.కె.బి.ఆర్. కళాశాల సంస్కృత ఉపన్యాసకులు శ్రీ కొత్తపల్లి ఘనశ్యామల ప్రసాదరావును శ్రీ వేదుళ్ళపల్లి సూర్య ప్రకాశరావు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సభలో శ్రీ అల్లాడ భాష్యకార్లు, శ్రీ నడింపల్లి సుబ్బరాజు, శ్రీబాలాంత్రపు శ్యామలరావు ప్రభృతులు ప్రసంగించారు.

## భాగ్య అవార్డు

'దివ్య దృష్టి'కవితా సంపుటి రచయిత శ్రీ రాధేయకు ఈ ఏడాది 'భాగ్య' అవార్డు ప్రదానం చేశారు. హనుమకొండ సారస్వత మిత్రమండలి ఏర్పాటుచేసిన అవార్డు ప్రదానోత్సవ సభకు శ్రీ పల్లా రామకోటయ్య అధ్యక్షత వహించారు.

## "తులసీ దళాలు" పుస్తక ఆవిష్కరణ

ఇటీవల హనుమకొండలో స్థానిక సాహితీ సంస్థలు సారస్వత మిత్రమండలి, నవతరం, శ్రీనివాస సాహితీ సమితి, సాహితీ సమితి సమైక్యంగా శ్రీ తులసీ బాలకృష్ణ కథా సంపుటి "తులసీ దళాలు" ఆవిష్కరణ సభను ఏర్పాటు చేశాయి.

ఈ కథల సంపుటిని శ్రీ కాళోజీ రామేశ్వరరావు ఆవిష్కరించారు. శ్రీ వేణు మాధవన్ ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రంగారావు సభను ప్రారంభించారు.

శ్రీ కె. ఎస్. జి. ప్రసాద్, శ్రీ నవీన్, శ్రీ టి. వి. సుబ్బారావు ప్రసంగించారు.

ఉక్రోషంగా చూడలేదు.... నవ్వి ఊరుకున్నాడు.

* * *

అలా మూడేళ్ళు గడిచిపోయాయి.

ఈలోగ శ్రీనివాసరావు ఇంటర్ పాస వడం, డిగ్రీలో చేరడం జరిగింది. ఈ మూడేళ్ళలో శ్రీను కథలు వ్రాయడం, అవి ఇంట్లోవాళ్ళు చూడటం, వాటినిచింపేయటం జరుగుతుండేది. మళ్ళీ మామూలే. అయితే ఒకటి, ఇదివరకట్లా కాకుండా శ్రీనుశ్రద్ధగా చదువుతున్నాడు. ఇప్పుడు ఫైనల్ బి. కాం.

ఈ మూడేళ్ళల్లో ఉదయశ్రీ ఇమేజ్ మరింత పెరిగిపోయింది. బాగా పాపులర్ అయ్యాడు. పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నాడు. అతని రచనలు పాఠకులను ఎంతగా ఆకట్టుకున్నాయంటే అతని రచనలు రెండు:మూడు సినిమాలుగా వచ్చాయి.

ఒకరోజు:

గాడు రాజారావు.

"ఓ. అసలు విషయం మర్చిపోయాను. ఈ రోజు సాయంకాలం 6-30 గంటలకు ఉదయశ్రీగారికి సన్మానం వుంది. అందుకే ఇంట్లో వాళ్ళని తప్పకుండారమ్మనిరాశాడు. అంతా ఆరు గంటలకల్లా అక్కడ వుండండి."

"ఏం నువ్వు రావా?" అడిగాడు రాజారావు.

"నేనా.... నేను ఫ్రెండ్స్‌తో సినిమాకి వెళ్ళి అట్నుంచి వస్తాను. అందుకే మీరందరూ నాకోసం ఎదురు చూడకుండా—తప్పకుండా రావాలి. సారీ. వెళ్ళాలి. లేకపోతే వాడు చాలా బాధపడతాడు" అన్నాడు.

"వాడు అంటున్నావు.... కొంపదీసి ఉదయశ్రీ అబ్బాయో-అమ్మాయో తెలిసిందా." అడిగాడు తండ్రి.




"అమ్మా.... నాన్నా" అంటూ లోపలికి పరిగెత్తుకుంటూ వచ్చాడు శ్రీనివాసు. అతని చేతిలో పేపరు, ఏదో కవరు వుంది.

"ఏమిట్రా ఏమయింది."

"నేను బి.కాం. పాసయ్యాను నాన్నా" అన్నాడు.

"ఆ...."అనిఆశ్చర్యపోయారు."ఏమిటి అందరూ అలా ఆశ్చర్యపోతారు" అడిగాడు శ్రీను."కావాలంటే మీరే చూడండి." అంటూ పేపరు తీసి చూపించాడు.

"నిజమేనే మనవాడు పాసయ్యాడు" అన్నారు నారాయణరావుగారు ఆనందంగా.

"ఆ....నిజంగానే" అంటూ సంతోష పడిపోయింది తల్లి.

"ఆ చేతిలో కవరు ఏమిట్రా" అడి

"అబ్బే.... లేదు.నేను మటుకు వగవాడే అనుకుంటున్నాను. సరే నేను వెళ్తున్నా. మీరందరూ సాయంకాలం అక్కడికిరండి. నేనూ వచ్చి కలుస్తా." హడావిడిగా వెళ్ళిపోయాడు.

"వాడెవడిదో సన్మానం అయితే వీడి సన్మానం అయినట్టు హడావిడి పడిపోతాడేంటి" అన్నాడు రాజారావు.

* * *

సాయంత్రం అరయింది.

నారాయణరావుగారి దంపతులు, రాజారావు, శివరావు బయలుదేరి వెళ్ళారు. శివరావు ఇదంతా పట్టించుకోడు. అయినా తప్పదుఅన్నట్లు అందరితోబయలుదేరాడు. అక్కడికి వెళ్ళేసరికి హడావిడిగా వీరిని లోపలకు తీసుకు వెళ్ళారు శ్రీనివాస్ ఫ్రెండ్స్.

ముందు వరుసలో కూర్చో బెట్టారు.




ఇంకా ఫంక్షన్ ప్రారంభం కాలేదు.

"వీడేమిటి ఇంకా రాలేదు" అనుకుంటూ శ్రీనివాస్ ఫ్రెండ్స్‌ని అడిగారు నారాయణ రావుగారు.

"ఏమో తెలీదండీ" అంటు తప్పించుకు వెళ్తున్నారు వాళ్ళు. సభ ప్రారంభం అయింది. తెర తీశారు.

ముందుగా ఒకాయిన మైకు ముందుకు వచ్చి పెద్దలను వేదికి మీదకు రావలసినదిగా పిలిచాడు.

తరువాత 'ఇంత మంది పాఠకులని ఆకర్షించిన ప్రసిద్ధ రచయిత ఉదయశ్రీగారిని వేదిక మీదకు రావలసిందిగా కోరుతున్నాం' అంటూ ముగించారు.

ప్రేక్షకుల నుంచి చప్పట్లు. నారాయణ రావుగారు. పార్వతమ్మ. రాజారావు. శివ రావు ఎంతో కుతూహలంగా చూస్తున్నారు ఉదయశ్రీ ఎవరా అని. ఇంతలో వేదిక మీదకు ఉదయశ్రీగారు వచ్చారు. ప్రేక్షకుల నుంచి మరల చప్పట్లు మారుమ్రోగాయి.

అంతే!....

ముందు వరుసలో కూర్చున్న ఈ నలుగురు అవాక్కయి చూస్తుండిపోయారు. అతను మరెవరో కాదు శ్రీనివాసరావు. తమ సుపుత్రుడు శ్రీనివాసరావే.

మైకు ముందుకువచ్చి వాళ్ళ నలుగురినీ చూసి చిన్నగా నవ్వాడు.

ఇంకా మాటలు రానట్టు అలాగే వుండిపోయారు నలుగురు. తిరిగి వాళ్ళు తేరుకునేసరికి శ్రీనివాసరావు తన కుర్చీలోకి వెళ్ళి కూర్చున్నాడు. ప్రేక్షకులనుంచి మరోసారి చప్పట్లు మ్రోగాయి.

అప్రయత్నంగా నారాయణరావుగారి కళ్లు చెమర్చాయి. తిరిగి భార్య వంక చూశాడు. ఆవిడ పరిస్థితీ అలాగే వుంది.

సభా కార్యక్రమం పూర్తయింది.


* * *

ఇంట్లో హాల్లో మధ్య కుర్చీలో కూర్చుని ఉన్నాడు శ్రీనివాసరావు! చుట్టూ తల్లి, తండ్రీ ఇద్దరన్నయ్యలు కూర్చుని ఉన్నారు.

నారాయణరావుగారి కంఠం ఆవేశంగా వుంది. ఆయన అంటున్నాడు. "ఏరా మాకు కూడా నిజం చెప్పలేదు. కన్న తల్లి తండ్రినే మోసం చేస్తావా?" అన్నాడు.

"ఛ..ఛ..ఇందులో మోసం చెయ్యటం ఏముంది నాన్నా."

"ఏమిటా, మాకు తెలియకుండా కథలు వ్రాసి అది మాకు ఎక్కడ అనుమానం




వస్తుందో అని ఉదయశ్రీ అని పేరు పెట్టుకున్నావు. కథలు వ్రాయవద్దు అని అంటే వినలేదు కనీసం నేను కథలు రాస్తున్నాను. నాకు ఎంత పేరువచ్చిందో అనిచెబితే మేమూ గర్వించము. మమ్మల్ని మోసం చేశావు. ఇంత చదివించి పెద్ద చేశాము. కనీసం ఆ ఇంగిత జ్ఞానం కూడా లేకుండా మాకు తెలియకుండా కథలు వ్రాసి పైగా ఏమీ తెలియనట్టు నటిస్తావురా?"

"ఆపు నాన్న ఆపు" అని గట్టిగా అరిచాడు శ్రీను. "నేను ఎవరినీ మోసం చేయలేదు. మీరే....మీరే ఇదంతా చేసారు. లేకపోతే నాకు చిన్నప్పట్నించీ కథలంటే ఇష్టం అని తెలుసు. కాని ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వలేదు. సరికదా నీ మొహానికి కథలేంటి, అని నా ముఖంమీదే తిట్టేవారు. అలాంటిది నిజంగానే నాకు కథలు వ్రాయడం రాదేమోఅని ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ఫీలు అయ్యేవాడిని. మీరు చెప్పింది నిజమే. నేను మిమల్ని మోసం చేసాను. కాని అది మోసం అని నేను అనుకోవడంలేదు. నాలోవున్న ఇంకో మనిషిని మీకు తెలియకుండానే చంపేస్తున్నారు. చాలాసార్లు మీకు చెబుదాము అనుకున్నాను. నాకు కథలంటే ఇష్టం, దయచేసి నన్ను కథలు రాసుకోనివ్వండని. కాని మీరు మొదట్లోనే తుంచేసేవారు. మీ భయము మిది నేనెక్కడ చదవకుండావుండిపోతానో నని. అదీ నిజమే. కాని నేను కథలు వ్రాయలేకుండా వుండలేక పోయేవాడ్ని. అందుకే మీకు తెలియకుండా నేను మా ఫ్రెండ్ ఇంట్లో రాసుకునేవాడ్ని. మీకెవ్వరికీ అనుమానం రాకుండా ఉదయశ్రీ అని పేరు పెట్టి నాకు నేను ఉత్తరాలు వ్రాసుకునే వాడ్ని. నేను చేస్తున్నది తప్పని నాకు తెలుసు కాని నిగ్రహించుకోలేకపోయాను. కాని సాహిత్యంలో నేను అనుకున్న దానికంటే ఎక్కువే పేరు వచ్చింది. నాకు తెలుసు ఇలాంటి సమయం వస్తుందని. అందుకే నాకు సన్మానం చేస్తానంటే భయపడ్డాను. వద్దన్నాను, కాని ఇన్నాళ్ళు మీకు తెలియకుండా చేసినదానికి ఫలితం ఇది. అందుకే సన్మానానికి అంగీకరించాను. మీరే కనుక మొదటి నుంచి ప్రోత్సహించి వుంటే........" ఒక్కక్షణం ఆగాడు శ్రీను.

ఎవ్వరూ నోరు మెదపలేదు. అక్కడున్న వారందరి దృష్టిలో ఎంతో ఎదిగిపోయాడు శ్రీను.

★